ఆర్థిక సహాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

కందుకూరు ,మార్చి 3 : స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన రావుల మహేందర్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆకుల మైలారం జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో 2010- 11వ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు బాధిత కుటుంబానికి సోమవారం రూ. 32 వేలు అందజేశారు.

తల్లిదండ్రులకు పాదపూజ

పాదపూజ చేస్తున్న విద్యార్థులు

బడం పేట్, మార్చి 3 : కుటుంబ సభ్యుల మధ్య బంధాలు బలంగా ఉన్నప్పుడే సామాజిక అనుబంధాలు దృఢంగా ఉంటాయని శ్రీ చైతన్య ఏజీఎం సతీశ్ అన్నారు. సోమవారం మహేశ్వరం లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ లలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల కాళ్లు కడిగి పాద పూజ చేశారు. సందర్భంగా సతీశ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులను పూజించవలసిన అవసరం ఉందన్నారు. కంప్యూటర్లకు, సెల్ ఫోన్లకు పరిమితమైపోతున్న ఈ రోజులలో బంధాలను మర్చిపోతున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్, రవీందర్ రెడ్డి, జితేందర్, సోమేశ్వర్, శ్రీనివాస్, ప్రమోద్ ఉన్నారు.

అయోమయంగా కాంగ్రెస్ పాలన

- అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, మార్చి 3: ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన పదిహేను మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి చెక్కు వస్తుందన్న ఆశతో అప్పు చేసి ఆడపిల్ల పెళ్లి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ, తులం బంగారం ఇవ్వాలని ఆమె కోరారు. ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచిన ప్రభుత్వ పనితీరు మారడం లేదని ఆరోపించారు. ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ఆలోచించాలని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని రేవంత్ ప్రభుత్వానికి ఆమె సూచించారు. ప్రజాపాలనను గాలికి వదిలేశారని పేర్కొన్నారు. రాష్ట్రమంతా సమస్యల సుడిగుండంలో ఉందన్నారు. ప్రజల మౌలిక సమస్యలు తీర్చలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్ ఉందన్నారు. మాటలు చెప్పుడు తప్ప చేతలు మాత్రం శూన్యమన్నారు. అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత మొదలైందని ఆమె జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అర్జున్, జంగారెడ్డి, లక్ష్మారెడ్డి, అనిల్ యాదవ్, శ్రీనివాస్, నరేశ్‌చారి, సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి,అర్తల కామేశ్‌రెడ్డి, సిద్ధాల లావణ్య బీరప్ప, సునీత బాలరాజ్, లలిత జగన్, నిర్మలారెడ్డి, అంజయ్య, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, మహిళా నేతలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఈఎస్ఐ కార్డులు జారీ చేయాలి..

బడంగ్‌పేట్: మున్సిపల్ సిబ్బంది అందరికీ ఈఎస్ఐ కార్డులు జారీ చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేసే శానిటైజేషన్ సిబ్బంది, వాటర్ మ్యాన్, ఎలక్ట్రిషన్, తదితర విభాగాలకు చెందిన సిబ్బంది ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని సోవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈఎస్ఐ, పిఫ్ అకౌంట్ లో జమ కావడం లేదని వివరించారు. కొంతమందికి మాత్రమే ఈఎస్ఐ కార్డులు ఉన్నాయని మిగతా వారికి కార్డులు జారీ చేసే విధంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ ఎప్పుడు అడిగిన మాట దాట వేస్తున్నారని మంత్రి దగ్గర గోడు వెళ్లబోసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ సిబ్బంది సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే స్పం దిస్తూ కమిషనర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన హయత్ నగర్ ముదిరాజ్ సంఘం నేతలు

హయత్ నగర్, మార్చి 3 : ముదిరాజ్ సంఘం అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గుడాల మలేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో హయత్ నగర్ ముదిరాజ్ సహకార సంఘం నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ లోని కుమ్మరి కుంట బాతుల చెరువు పూడికతీత పనులు చేపట్టే విధంగా తగిన చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ముదిరాజ్ సహకార సంఘం అధ్యక్షుడు బాలరాజు ముదిరాజ్, కోశాధికారి నిరుడు ధన్పాల్ ముదిరాజ్, హనుమాన్ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ లింగం సందీప్ కుమార్ ముదిరాజ్, కాలనీ అధ్యక్షుడు లింగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆశ్రమంలో సమస్యలు పరిష్కరించాలి

ఆందోళన చేస్తున్న దివ్యాంగులు

చంపాపేట, మార్చ్ 3: చంపాపేట రెడ్డి కాలనీ ప్రభుత్వ బాలుర దివ్యాంగుల సదనంలో సమస్యలు పరిష్కరించాలని 200 మంది దివ్యాంగులు సోమవారం ఆందోళనకు దిగారు. సదనంలో ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలతో పాటు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 2016 చట్టం ప్రకారం రెడ్డి కాలనీలో ఉన్న దివ్యాంగుల సదనాన్ని వికలాంగులకు అణువుగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. సదనం విద్యార్థులకు రెండు సంవత్సరాలుగా కాస్మోటిక్ చార్జీలు బెడ్‌షీట్లు, నోట్ బుక్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సదనంలో మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం గీజర్లు మంజూరు చేసిన ఇప్పటివరకు సదనములో బిగించలేదని వారు తెలిపారు. సదనానికి పర్మినెంట్ వార్డెన్ తో పాటు సరిపడా వర్కర్లను నియమించాలని డిమాండ్ చేశారు. చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి విచ్చేసి విద్యార్థులకు మద్దతుగా నిలిచి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సామ రమణారెడ్డి విద్యార్థులకు నచ్చజెప్పడంతో దివ్యాంగులు ఆందోళన విరమించారు. అంతకుముందు రెండు గంటలకు పైగా రంగారెడ్డి జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు సంధ్యారాణి విచ్చేసి దివ్యాంగులకు ఎంత నచ్చజెప్పిన వారు వినలేదు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ శైలజతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. మార్చి 20 వరకు సమస్యల పరిష్కారిస్తానని విద్యార్థులకు రాతపూర్వకంగా డీడబ్ల్యూ అధికారిని సంధ్యారాణి పత్రం రాసి ఇవ్వడంతో విద్యార్థులు కొంతవరకు సద్దుమణిగారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి జైలు

మన్సురాబాద్, మార్చి 3: మద్యం తాగి బైక్ నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నాల్గోసారి పట్టుబడిన వ్యక్తికి కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించింది. ఈ ఘటన ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసులు గత నెల 24న డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా మద్యం తాగి బైక్ నడుపుతూ సింగరేణి కాలనీకి చెందిన జగదీశ్ పట్టుబడ్డాడు. కోర్టుకు హాజరుకాకుండా నాటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. జగదీశ్‌ను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకొని ఎల్బీనగర్‌లోని 6వ ప్రత్యేక మెట్రోపాలిటన్ న్యాయస్థానం జడ్జి ముందు హాజరుపరిచారు. కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించిదని ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ దొంగరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ఫిబ్రవరిలో 440 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టు పడ్డారని తెలిపారు. వారిని న్యాయస్థానంలో హాజరు పరచగా ఐదుగురికి ట్రాఫిక్ డ్యూటీ, ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించారని పేర్కొన్నారు. పట్టుబడిన వారికి రూ. 6,37,800 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్వర్ణకారుల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

వనస్థలిపురం, మార్చి 3 : సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో నూతనంగా నిర్వహించనున్న స్వర్ణకారుల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి సోమవారం బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారుల సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. రాజకీయంగా ఆర్థికంగా వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. స్థానికంగా ఉన్న స్వర్ణకారులకు తాము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాధవరం నర్సింగ్ రావు, సుమన్ గౌడ్, నక్క వెంకటస్వామి యాదవ్, రషీద్, చేపూరి శంకర్, బోయపల్లి శ్రీకాంత్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,కొంగరి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ భవనానికి శంకుస్థాపన చేసిన బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు అరవింద రెడ్డి

క్రీడల్లో గెలుపోటములు సహజం

గెలుపొందిన జట్టుకు నగదు అందజేస్తున్న భూపాల్ రెడ్డి, శేఖర్‌గౌడ్

కందుకూరు ,మార్చి3: యువకులు క్రీడల్లో రాణించాలని తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ గంగాపురం గోపాల్ రెడ్డి, వట్నాల శేఖర్ గౌడ్ సూచించారు. తిమ్మాపూర్‌లో నిర్వహించిన టీపీఎల్ సీజన్ 10, క్రీడల ముగింపు సమావేశంలో వారు పాల్గొన్నారు. సోమవారం రాజస్థాన్ రాయల్, డక్కన్ చార్జెస్ జట్ల మధ్య హోరా హోరీగా జరిగిన పోటీలో రాయల్ చాలెంజ్ జట్టు విజయం సాధించింది. దీంతో విజయం సాధించిన జట్టుకు రూ.41 వేలను వట్నాల శేఖర్ గౌడ్, రెండో స్థానంలో నిలిచిన దక్కన్ చార్జెస్ జట్టుకు రూ.30 వేలను సన్నీల నరసింహ ,మూడో బహుమతి కింద రూ.15 వేలను అరిగె రమేశ్, ప్రతి జట్టుకు మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి రూ.5 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలపై యువకులు ఉత్సాహం చూపాలని కోరారు. గెలుపోటములు సహజమని ఓడిన వారు కృంగిపోవద్దని, గెలిచినవారు ఉత్సాహం చూపొద్దని తెలిపారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. క్రీడలు దేహ దారుఢ్యానికి దోహదపడతాయని వివరించారు. కార్యక్రమంలో మంద యాదగిరి, దొడ్డే భీమయ్య, యువకులు పాల్గొన్నారు

జోరుగా అక్రమ నిర్మాణాలు

వనస్థలిపురం, మార్చి 3 : ఎల్బీనగర్ సర్కిల్ హస్తినాపురం డివిజన్‌లో టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరు ఆశ్చర్య పరుస్తోంది. జడ్పీ రోడ్‌తోపాటు, కాలనీల్లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నా కనీస చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. వందల సంఖ్యలో అనుమతి లేని నిర్మాణాలు జరుగుతున్నా, వాటిపై ఫిర్యాదులున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. కాగా టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిర్మాణదారులతో బేరసారాలు జరుపుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎలాంటి అనుమతి లేని వాణిజ్య షెడ్లు అక్రమ ఆదాయానికి మార్గాలుగా మారాయని ఆరోపిస్తున్నారు.

జడ్పీరోడ్డు వై జంక్షన్‌లో నిర్మాణంలో ఉన్న వాణిజ్య షెడ్డు

జడ్పీరోడ్‌లో అక్రమంగా వాణిజ్య షెడ్లు..

హస్తినాపురంలో ప్రధాన వ్యాపార కేంద్రంగా మారిన జడ్పీరోడ్డుకు ఇరువైపులా వందల సంఖ్యలో వాణిజ్య షెడ్లు వెలిశాయి. గతేడాది కాలంగా నెలకు రెండుమూడు చొప్పున కొత్త షెడ్లను నిర్మిస్తూనే ఉన్నారు. దీనిపై పలువురి నుంచి టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. కానీ సిబ్బంది కాని, అధికారులు గానీ చర్యలు తీసుకోవడం లేదు. నిర్లక్ష్యం వహిస్తున్నారా.. నిర్మాణదారులతో లావాదేవీల కారణంగా వదిలేస్తున్నారా.. అనే ప్రశ్న తలెత్తుతోంది. జడ్పీరోడ్డు వై జంక్షన్‌లోని రాఘవేంద్ర హోటల్ వద్ద పెద్ద షెడ్డు నిర్మాణం జరుగుతోంది, సంతోషిమాత టెంపుల్‌రోడ్‌లో ఓ వాణిజ్య షెడ్డు నిర్మాణం పూర్తి దశకు వచ్చింది, ఎఫ్‌సీఐ కాలనీలో మరో షెడ్డు నిర్మాణం జరుగుతోంది. వీటిపై ఫిర్యాదులున్నా కనీసం పట్టించుకోవడం లేదు.

జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి..

జీహెచ్ఎంసీ నుంచి వేతనాలు తీసుకుంటూ అదే సంస్థ ఆదాయానికి టౌన్‌ప్లానింగ్ శాఖ గండికొడుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తక్కు అనుమతులు తీసుకుని ఎక్కువ ఫ్లోర్లు నిర్మించడం, సెట్ బ్యాక్‌లు సరిగా లేకపోవడం, పార్కింగ్ వదలకుండా నిర్మాణాలు చేపట్టడం, ఎలాంటి అనుమతులు లేకుండా వాణిజ్య షెడ్ల నిర్మాణం వంటికి కో కొల్లలుగా నడుస్తున్నాయి. కాగా భవన నిర్మాణాదారులకు తొందరగా బయటినుంచి పనులు పూర్తి చేసి రంగులు వేసుకోవాలని, ఆ తర్వాత లోపల పనులు నిర్వహించుకోవాలని సిబ్బంది సలహాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. హస్తినాపురం డివిజన్‌లో టౌన్ ప్లానింగ్ వ్యవస్థ తీరుపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని విచారణ జరపాలని, తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దశల వారీగా అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సన్మానిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

మన్సురాబాద్, మార్చి 3: శివారు కాలనీల్లో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మన్సురాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి బాలాజీ నగర్ కాలనీ ఫేస్-2 లో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హయత్‌నగర్ పరిధి లోని పలు కాలనీలకు చెందిన యూజీడీ ట్రంక్ లైన్ పనులు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. బాలాజీ నగర్ ఫేస్ 2 కాలనీతోపాటు పరిసర కాలనీలకు త్వరలో అంతర్గత యూజీడీ వ్యవస్థను ఏర్పాటు చేసి ట్రంకు లైన్‌కు అనుసంధానం చేస్తామన్నారు. యూజీడీ అనుసంధానం పూర్తికాగానే కాలనీకి సీసీ రోడ్లను మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. కాలనీల ప్రజలకు కమ్యూనిటీ హాళ్ల అవసరం ఎంతో ఉందని.. బాలాజీ నగర్ ఫేస్-2 కాలనీలోని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు రుద్ర యాదగిరి, జక్కడి రఘువీర్ రెడ్డి, పోచబోయిన జగదీశ్ యాదవ్, టంగుటూరి నాగరాజు, వెంకట్ రెడ్డి, ఆనంద్ యాదవ్, కేకేఎల్ గౌడ్, నర్సింగ్‌రావు, ఏర్పుల యాదయ్య, కాలనీ అధ్యక్షుడు రాచకొండ జానయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయి కొండల్, ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు రాజు గౌడ్, కాలనీవాసులు పరమేశ్, లెనిన్, జానయ్య, కృష్ణయ్య, యాదమ్మ, ఉమా పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి

ఎల్బీనగర్: విద్యార్థులు పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సుచించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. వా రంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న కాలేజీ యాజమాన్యాలను తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థుల హక్కులను కాపాడుతూ, వారికి తాము అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఫీజుల కోసం విద్యార్థులను వేధించవద్దన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కే పురం, మార్చి 3: కొత్తపేట్, విద్యుత్ నగర్, హనుమాన్ నగర్, గొట్టేటి ఫంక్షన్ హాల్, సాయి నగర్, జైన్ మందిర్, కమలానగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్ శాఖ డీఈ కేకే రామకృష్ణ తెలిపారు. కొత్తపేట ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొత్తపేట విలేజ్ పరిసర ప్రాంతాలు, విద్యుత్ నగర్ ఫీడర్ పరిధిలో లక్ష్మీ నగర్, ఎస్బీఐ కాలనీ, ఓమ్నిని హాస్పిటల్, కొత్తపేట ప్రధాన రహదారి పరిసర ప్రాంతాలు, హనుమాన్ నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సాయి నగర్ రోడ్ నెంబర్ 1,2,3, చాణిక్యపురి కాలనీ, హనుమాన్ నగర్ పరిసర ప్రాంతాలు, గొట్టేటి ఫంక్షన్ హాల్ ఫీడర్ పరిధిలో రాక్ టౌన్ రోడ్ నెంబర్ 1,2,3, సాయి నగర్, లలితానగర్ పరిసర ప్రాంతాలు, సాయి నగర్ ఫీడర్ పరిధిలో కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీ, సాయి నగర్, లలితా నగర్ పరిసర ప్రాంతాలు, జైన్ మందిర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జైన్ మందిర్, న్యూ మారుతీ నగర్, బాబు కాంప్లెక్స్, పోస్ట్ ఆఫీస్ పరిసర ప్రాంతాలు, కమలానగర్ ఫీడర్ పరిధిలో సరస్వతీనగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, కమలానగర్, వివేకానంద నగర్ ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఎల్ ఆర్ఎస్‌పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్

ఎల్బీనగర్, మార్చి 3: ఎల్బీనగర్ జోనల్ పరిధిలో ఎల్ఆర్ఎస్‌పై అవగాహన సదస్సును గడ్డి అన్నారం లోని శ్రీ సాయి ఫంక్షన్ హాల్ లో సోమ వారం నిర్వహించారు. 2020లో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించడానికి రంగం సిద్ధమైంది. అందులో భాగంగా ఎల్ఆర్ఎస్ లబ్ధిదారులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారుల సమస్యలను పరిష్కరించి వెంటనే దరఖాస్తులను పూర్తి చేయడానికి అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జీవో నెంబర్ 28 పేరుతో ప్రభుత్వం విడుదల చేసి గతంలో దరఖాస్తులను వెంటనే పరిశీలించి మార్చి 31 వరకు దరఖాస్తులను పరిష్కరించుకోవాలని అధికారులు తెలిపారు. సమస్యలు లేని ప్లాట్‌కు సంబంధించి ఎల్ఆర్ఎస్ లను వెంటనే పూర్తి చేస్తామన్నారు. లేఅవుట్‌లో 30 ఫీట్ల రోడ్లు ఉండాలని, 10 శాతం ఓపెన్ ప్లేస్ ఉండాలని అధికారులు తెలిపారు. కొందరు తమకు పంపిన వివరాలలో తప్పులు ఉన్నాయని, అందుకే హెల్ప్ డెస్క్ లను అందుబాటులో ఉంచామని అధికారులు తెలిపారు. ఎల్ఆర్ఎస్ ఫీజు ముందే వసూలు చేయకుండా 10 శాతం ఫీజు వసూలు చేసి మిగతా 90శాతం ఫీజు దరఖాస్తులను పరిశీలించిన తర్వాత తీసుకోవాలని దరఖాస్తు దారులు కోరారు. దీనిని పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. ఓపెన్ ప్లేస్ 10 శాతం ఫీజు ఓనర్స్ వద్ద నుంచి వసూలు చేయాలని దరఖాస్తు దారుల నుంచి వసూలు చేయకూడదని కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్ని అభ్యంతరాలను పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. ఎల్ఆర్ఎస్ లబ్ధిదారులు జోనల్ కార్యాలయంలో తమ ఎల్ ఆర్ ఎస్ నంబరుతో తీసుకొని వచ్చి తమ సమస్య ను పరిష్కరించుకోవాలని తెలిపారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్, సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్, రంజిత్ కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సామ్ శాన్, ప్రతాప, ముంతాజ్ బేగం పాల్గొన్నారు.

1962 సేవలు నిర్వీర్యం

- సిబ్బందికి జీతాలు లేక అవస్థలు
- మూగ జీవాలకు వైద్యం కరువు
- నాలుగు నెలలుగా అందని వేతనాలు

కందుకూరు, మార్చి 3 : గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయానికి ఆధారంగా, రైతు ఆర్థిక పరిపుష్టికి చేదోడు వాదోడుగా నిలిచే పశువులకు రైతు ఇంటి వద్దకు వెళ్లి వైద్య సేవలందించే గొప్ప లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 1962 పేరుతో సమాచార పశు వైద్య శాలలను ప్రారంభించింది.108 పేరుతో మాదిరిగానే 1962 పని చేయాలన్న సంకల్పంతో ఆ సంస్థను నిర్వహించే జీవీకే సంస్థకు అప్పగించింది.108 కు అందిచ్చినట్టే 1962 కు నిధులు అందజేస్తూ ఏ ఇబ్బంది లేకుండా చూసింది. దీంతో పశువులతో మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలకు మెరుగైన వైద్య సేవలు అందాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సేవలను నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తోంది. నిధులను నిలిపివేయడంతో పాటు సేవలు నిలిచిపోయే దుస్థితి ఏర్పండింది. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వం 2017వ సంవత్సరంలో 1962 వైద్య సంచార వాహనాలను ప్రారంభించింది.దీంతో సిబ్బంది వైద్య సేవలను అందిస్తుంది.ఒక్కో వాహనంలో డాక్టరు, ఒక పారావిఒట్, (డ్రైవర్), ఇక సహాయకుడు ఉంటారు. అంబులెన్స్ వివిధ ప్రాంతాల్లో వైద్య సేవలందిస్తుంది. ఎలాంటి వైద్య సేవలు అవసరమైన 1962 డాక్టరు, సిబ్బంది రైతు వద్దకు వెళ్లి ఉచితంగా సేవలు అందిస్తున్నారు. మందులను కూడా పంపిణీ చేస్తున్నారు. కొన్ని సార్లు శస్త్ర చికిత్సలు సైతం నిర్వహిస్తున్నారు.

నిధులు ఆపేసిన కాంగ్రెస్...

1962 సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు చాలా వరకు తీరిపోయాయి.తమ పశువులను ప్రసవ సమయంలో ఇబ్బందులు ఎదురైనప్పుడు , గడ్డలుంటి అయి నడవలేని పరిస్థితి ఏర్పడినప్పుడు దూరంగా ఉన్న పశువైద్య శాలకు తీసుకురావడం చాలా ఇ బ్బందిపడేవారు. అలాంటి సమయాల్లో 1962 సేవలు వరంలా మారాయి. ప్రతి రోజు ఉదయం 10గంటల నుంచి రాత్రి 7గంటల వరకు 100 కిలో మీటర్ల వరకుపయనిస్తూ సేవలు అందిస్తున్నారు.ఉన్నతంగా సేవలు అందిస్తున్న 1962 సంచార పశు వైద్య శాలలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వేతనాలను చెల్లించడంతో ప్ర భుత్వం చేతులెత్తయడంతో సంచార పశువైద్య ఉద్యోగుల పరిస్థితి ఆగమ్య గ